# చిరంజీవి భక్తుడు

భక్తుడికి ఇంకా ధనం కావాలి. ఉద్యోగం కావాలి. రేసులో భక్తుడు కాసిన గుర్రం గెలవాలి. భక్తుడి లాటరీ టికెట్‌కు మొదటి బహుమతి రావాలి. భక్తుడు తీసిన ప్రతి పిక్చర్ హిట్ కావాలి.

మామూలు మనుషులు మనుష్యులని నమ్ముకుంటారు. భక్తుడు దేవుణ్ని తప్ప నమ్మలేదు. ఎందుకంటే దేవుడు నీతులు చెప్పడు. దేవుడికి పెట్టే లంచం చట్టవిరుద్ధం కాదు.

దేవుడి సమక్షంలో దొంగతనం బాహాటంగా జరుగుతుంది. దేవాలయం గోడల కింద వ్యభిచారం అవిరామంగా కొనసాగుతుంది. దేవుడి విషయంలో మనుష్యుల హెచ్చుతగ్గులు కచ్చితంగా పాటించబడతాయి. ఒక్కముక్కలో భక్తుడికి కావాల్సిన జీవితం అంతా దేవుడి చుట్టు ఉన్నది.

భక్తుణ్ని వీలయినప్పుడల్లా దొంగలు చంపి, డబ్బు లాక్కొని, శవాన్ని ఒక మూలలాగి పారేస్తారు. బక్తులు, ప్రయాణించే బస్సులు బోల్తాకొట్టి జననష్టం జరుగుతుంది. దేవుడు దగా చేస్తే భక్తుడికి తీరని ధనం నష్టం జరుగుతుంది. భక్తుడి కోరికలు తీరవు.

అయినా భక్తుడు చావడు, నిరుత్సాహపడడు. వాడి వంశం వర్ధిల్లుతుంది. వాడి రక్తం చిందిన చోట మరింత భక్తులు పుట్టుకొని వస్తారు.

దేవుడికి జననం లేదు.

భక్తుడికి మరణం లేదు.

***ముద్రణ : యువ, నవంబర్ 1976***